క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ఊరేగింపు



ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తజనం

షాద్‌నగర్: మండలంలోని కిషన్‌నగర్ గ్రామ శివారులో గల వేద పాఠశాలలో నూతనంగా నిర్మించిన కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం స్వామి వారి విగ్రహాన్ని పట్టణంలోని శివమారుతీ గీతా అయ్యప్ప మందిరం నుంచి ప్రధాన కూడలి వరకు ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో వీరశైవ సమాజం నాయకులు బీ ప్రవీణ్, పట్వారి శ్రావణ్ కుమార్, సంఘం నాయకులు, వేద పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు

గర్భిణులకు ప్రొటీన్ కిట్లు



గర్భిణులు, బాలింతలకు ప్రొటీన్ బాక్స్‌లు అందజేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని పెంపొందించుకోవాలని పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో నమో మాతృమూర్తి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కిషన్‌నగర్, హాజిపల్లి గ్రామాల్లో గర్భిణులు, బాలింతలకు నాలుగు ప్రొటీన్ బాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. చిన్నారులకు తల్లిదండ్రులు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమాల్లో నాయకులు విజయ్ భాస్కర్, మోహన్‌సింగ్, ఆకుల ప్రదీప్, శ్యాంసుందర్‌రెడ్డి, మంగ, అంజయ్య, పాండురంగారెడ్డి, నర్సింహ, సుధీర్, సుభాష్‌రెడ్డి, నరేందర్, వంశీ పాల్గొన్నారు.

పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్



ఉపాధ్యాయులతో సమావేశమైన గోవర్ధన్ యాదవ్

కొత్తూర్: త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్ కోరారు. శుక్రవారం మండలంలో పెంజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పీఆర్‌సీ కమిషన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఉపాధ్యాయులకు ప్రమోషన్లను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు విజయసాగర్, నాయకులు ఆంజనేయులు, రాఘవేందర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

శంకర్‌పల్లి: అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, లేని పక్షంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు తహసీల్దార్ నయిమొద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శంకర్‌పల్లిలో ఇళ్లు లేని నిరుపేదలు చాలా మంది ఉన్నారని తెలిపారు. వారందరికీ ఇళ్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్, రైతు సంఘం నాయకుడు మల్లారెడ్డి, నాయకులు మల్లేష్, తారా సింగ్ పాల్గొన్నారు.

రేపటి నుంచి దర్గా ఉత్సవాలు

షాబాద్: మండలంలోని మీరాపూర్ దర్గా ఉత్సవాలు ఫిబ్రవరి 5 నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు చెన్నాబాయ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఫిబ్రవరిలో రెండు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖవ్వాలి, గంధం, ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని తెలిపారు. ఈ ఉత్సవాలకు జిల్లాలోని నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు వస్తారని తెలిపారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సల్లంగ సూడు సంగమేశ్వరా..

- భక్తుల ఇలవేల్పు పార్వతి పరమేశ్వరులు
- నేటి నుంచి ఆలయ మహోత్సవాలు
- 6న కల్యాణ వేడుక



ఉత్సవాలకు ముస్తాబైన సంగమేశ్వర ఆలయం

మొయినాబాద్ రూరల్: ప్రకృతి అందాలు.. పంట పొలాల్లో నిర్మించిన సంగమేశ్వర ఆలయం భక్తులకు ఆధ్యాత్మికత, ఆహ్లాదాన్ని పంచుతోంది. భక్తుల కోర్కెలు తీరుస్తూ కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ సమీపంలో సంగమేశ్వర ఆలయం ఉంది. ఈ ఆలయాన్ని 400 ఏళ్ల క్రితం నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ ప్రదేశంలో మూడు వాగులు కొండల మధ్య నుంచి ప్రవహిస్తూ ఏర్పడిన పవిత్ర సంగమంతో శివలింగం దర్శనమీయడంతో పూర్వీకులు ఇక్కడ ఆలయం నిర్మించారని చరిత్ర కథనం. ఈ ఆలయం దాదాపు 6 ఎకరాల స్థలంలో విశాలంగా నిర్మించారు. ఆలయం పక్కనే కోనేరు, తాడిపత్రి చెట్టు ఎకరా భూమిలో విస్తరించాయి.

ఆలయ విశిష్టత

త్రివేణి సంఘమం ఏర్పడిన ప్రదేశంలో సంగమేశ్వర ఆలయం ఉంది. గోధుమ రంగులో ఉన్న శివలింగానికి అనేక మహిమలు ఉన్నాయని అర్చకులు చెబుతుంటారు. అభిషేకాలు చేసే సమయంలో ఈ లింగం కదులుతుందని అంటారు. ఆలయానికి వచ్చే భక్తులు ముడుపులు కట్టి కోరికలు తీరాక తిరిగి స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

భక్తుల కొంగు బంగారం

మండలంలోని కనకమామిడి సమీపాన గల సంగమేశ్వరుడు భక్తులకు ఇలవేల్పుగా.. కొంగు బంగారంగా నిలుస్తున్నారు. ప్రతి సోమవారం స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి, గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు వస్తారు. ఇక్కడికి వచ్చే వారు సంగమేశ్వరుడి పక్కనే ఉన్న వేప చెట్టుకు ముడుపులు కడతారు. కోర్కెలు తీరిన తరువాతభమళ్లీ ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకొని అన్నదానం చేస్తారు.

ఇలా చేరుకోవచ్చు

ఈ ఆలయానికి జంట నగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు వస్తుంటారు. ఈ ఆలయానికి హైదరాబాద్ డిపో నుంచి పరిగి, వికారాబాద్, కర్ణాటక, గుల్బర్గ, తాండురు తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులు కనకమామిడి చౌరస్తా మీదుగ వెళ్తాయి. మొహిదీపట్నం నుంచి చేవెళ్ల, కనకమామిడి, చాకలిగూడ, వెంకటాపూర్ గుడి సమీపం నుంచి వెళ్తుంటాయి.

4నుంచి ఉత్సవాలు

సంగమేశ్వర ఆలయంలో ఈ నెల 4 నుంచి 7వ తేదీ వరకు మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారులు తెలిపారు. 4న విఘ్నేశ్వర పూజ, హోమం, రుద్రాభిషేకం, ధ్వజారోహణం, అగ్నిగుండాలు, 5న స్వామి వారికి అభిషేకాలు, దివ్య రథోత్సవం, 6న సత్యనారాయణస్వామి వ్రతాలు, పార్వతి పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం, నాటకాలు, భజనలు, 7న మహా మంగళ హారతి, ఇతర ప్రత్యేక పూజలతో ఉత్సవాలు ముగుస్తాయి.



మూలవిరాట్టు

పేదలకు వరం సీఎం సహాయ నిధి

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నందిగామ: అనారోగ్యానికి గురైన నిరుపేదలు సైతం కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మండలంలోని రంగాపూర్‌కు చెందిన దీక్షిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన నివాసంలో శుక్రవారం ఎల్‌ఓసీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగాపూర్‌కు చెందిన దీక్షిత ఇటీవల అనారోగ్యానికి గురై ఈఎన్‌టీ ఆస్పత్రిలో చికిత్స పొందేందుకు సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుందని వివరించారు. దీక్షిత శస్త్ర చికిత్స కోసం సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ. 3లక్షల 75 వేలు మంజూరైనట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీ ని బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్‌గౌడ్, నాయకులు గోవు రవి కుమార్, నర్సింహ, రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా శ్రమించాలి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య



కమిటీ నూతన సభ్యులకు నియామక పత్రం అందజేస్తున్న చెన్నయ్య

షాద్‌నగర్: కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని చటాన్‌పల్లిలో కౌన్సిలర్ రాయికల్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ చేగూరి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్డు కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ.. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. తద్వార క్షేత్ర స్థాయిలో కార్యకర్తలకు తగిన గుర్తింపు వస్తుందన్నారు. వార్డు కమిటీ అధ్యక్షుడిగా కటికెల అంజయ్య, ఉపాధ్యక్షులుగా చేగూరి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, సయ్యద్, ప్రధాన కార్యదర్శిగా గుడాల భాస్కర్, సహాయ కార్యదర్శులుగా శ్యాం సుందర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. కమిటీ నూతన సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బాబర్‌ఖాన్, రఘు, తిరుపతిరెడ్డి, రవికుమార్, ప్రభు, రాజేందర్‌రెడ్డి, రమేష్, విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకే ‘కంటి వెలుగు’

జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి



మహిళకు కంటి అద్దాలు అందజేస్తున్న జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి

షాద్‌నగర్: అంధత్వ నివారణ కోసమే ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నాగులపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. చాలా మంది పేదలు కంటి సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. ఈ సమస్యలను నివారించేందుకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహిస్తోందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు స్రవంతి, జయప్రకాష్, ఎంపీటీసీ భీష్మ రామకృష్ణ, సర్పంచ్ నర్సింలు, సెక్రటరీ పాండురంగారెడ్డి, ఆనంద్, అశ్విని, సుజాత, సుమతమ్మ తదితరులు పాల్గొన్నారు.

హాజిపల్లిలో..

మండలంలోని హాజిపల్లిలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఇస్నాతి మౌనిక ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఇస్నాతి మచ్చేందర్, డాక్టర్లు స్రవంతి, రమాదేవి, ఆప్తమాలజిస్టు తుకారం, అశ్విని, భారతి, వెంకటమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వేతనాల కోసం వినతి



ఎంపీఓకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

చేవెళ్ల: గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న తమకు సకాలంలో వేతనాలు చెల్లించాలని కార్మికులు విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం చేవెళ్లలో ఎంపీఓ విఠలేశ్వర్‌జీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. మల్టీపర్పస్ పేరుతో కార్మికులతో వివిధ రకాల పనులు చేయిస్తున్నారని, కానీ పనికి తగిన వేతనం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి సమయానికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కార్మికులు వెంకటయ్య, నర్సింలు, శ్రీశైలం, జంగయ్య, శంకరయ్య, లక్ష్మి, సిద్ధయ్య, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

వాహనాల దారిమళ్లింపు

మొయినాబాద్: మొయినాబాద్–సురంగల్ రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతున్నందున సురంగల్ మీదుగా వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ దారుల్లో వెళ్లాలని సురంగల్ సర్పంచ్ లావణ్య తెలిపారు. రోడ్డు పనుల్లో భాగంగా సోమవారం సురంగల్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి పెద్ద చెరువు కట్ట కింది వరకు సీసీ రోడ్డు పనులు చేపట్టన్నామని.. దానికోసం రోడ్డు తొవ్వడం జరిగిందన్నారు. ఈ రోడ్డు మీదుగా శ్రీరాంనగర్, వెంకటాపూర్ వెళ్లే వాహనదారులు కనకమామిడి నుంచి గాని, నజీబ్‌నగర్ నుంచి వెళ్లాలని కోరారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

చేవెళ్ల: మండలంలోని సింగప్పగూడ సయ్యద్ సదబ్ దర్గా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రెండు రోజుల పాటు దర్గాలో వేడుకలు జరగనున్నట్లు సర్పంచ్ రహీమాబేగం తెలిపారు. గ్రామంలోని ముస్లింలు దర్గా వద్ద ప్రార్థనలు చేశారు. కులమతాలకు అతీతంగా వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, జె ఎం లతి, నాయకులు ఎం కృష్ణారెడ్డి, ప్రభాకర్, శేరి శివారెడ్డి, రాంరెడ్డి, రవీందర్, మైనార్టీ నాయకులు అలీ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మొయినాబాద్ రూరల్: గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని, ఇందుకు ప్రజల సహకారం కూడా అవసరమని నక్కలపల్లి సర్పంచ్ స్వప్న అన్నారు. శుక్రవారం గ్రామంలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు ఆమె భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో యువత సహకారం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, నాయకులు నిరంజన్ గౌడ్, శ్రీకాంత్, రాములు పాల్గొన్నారు.

సెంట్రింగ్ కార్మికులకు అండగా ఉంటాం

షాద్‌నగర్ రూరల్: సెంట్రింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు నడికూడ ఆంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం ఈశ్వర్‌కాలనీ సమీపంలో అసోసియేషన్ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. సెంట్రింగ్ కార్మికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జీటీ శ్రీనివాస్, ఈశ్వర్ రాజు, బచ్చలి నర్సింలు, నాయకులు యుగంధర్, ఆంజనేయులు, నారాయణ, అలీ, రాములు, సూర్య, రమేష్‌నాయక్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు చెట్లే ఆధారం

టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్



పాఠశాల సిబ్బందికి మొక్కలు అందజేస్తున్న లక్ష్మీనివాస్

షాబాద్: పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ అన్నారు. టీఎస్ఎస్‌వో ఆధ్వర్యంలో నిర్వహించిన అనంతకోటి వృక్ష మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని సుమేధా మెంటేసరి పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో సమూల మార్పులు తీసుకొచ్చే శక్తి విద్యార్థులకు మాత్రమే ఉంటుందన్నారు. సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. నాటిన మొక్కలను సంరక్షించాలని కోరారు. చెట్లు లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, నాయకులు మీసాల వంశీ, మహేందర్, కిరణ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు

సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంజుల



విగ్రహ ప్రతిష్ఠ పూజలను ప్రారంభిస్తున్న మంజుల దంపతులు

మొయినాబాద్ రూరల్: ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంజుల అన్నారు. మండలంలోని హిమాయత్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన మైసమ్మ ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన పూజలను శుక్రవారం ప్రారంభించారు. రెండో రోజు శనివారం హోమం, 5వ తేదీ ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు విగ్రహ ప్రతిష్ఠాపన, 6న నైవేద్యం, 7న బోనాల జాతరతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యామ్‌రావు, నాయకులు బిస నర్సింహ, మాల యాదయ్య, శివయ్య, అర్జున్, మహేందర్ యాదవ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

షీ టీం ఏఎస్సై పద్మ



పాఠశాల విద్యార్థినులతో ఏఎస్సై పద్మ

షాబాద్: మహిళలను వేధిస్తే చర్యలు తప్పవని షీటీం చేవెళ్ల ఏఎస్సై పద్మ హెచ్చరించారు. శుక్రవారం షాబాద్‌లోని హోలీ స్పిరిట్ ఉన్నత పాఠశాలలో మహిళల భద్రతపై షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ.. విద్యార్థులు వేధింపులకు గురైతే వెంటనే హైదరాబాద్ వాట్సాప్ నెంబర్ 94906 17444కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా అత్యవసర సమయంలో 100కు డయల్ చేసి సాయం పొందాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అలాగా సోషల్ మీడియాలో జరిగే ఆన్‌లైన్ మోసాల పట్ల విద్యార్థినులు, మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ట్రాఫిక్ రూల్స్ భరోసా సెంటర్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత, షీటీం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈఎస్‌ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేయండి

- బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేత



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్ రూరల్: పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతున్న షాద్‌నగర్‌లో 100 పడకల ఈఎస్‌ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని శుక్రవారం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్, కొత్తూరు, నందిగామ, కొందుర్గు, ఎలికట్టతో పాటుగా బాలానగర్, జడ్చర్ల ప్రాంతాల్లో పరిశ్రమలను నెలకొల్పారని, కార్మికులు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈఎస్‌ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులను చికిత్స నిమిత్తం అత్యవసర సమయాల్లో హైదరాబాద్‌కు తీసుకెవెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. కార్మికులు హైద్రాబాద్‌కు వెళ్లలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ఈఎస్‌ఐ ఆసుపత్రిని నిర్మిస్తే అందరికి అందుబాటులో ఉంటుందని వివరించారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో మాట్లాడి షాద్‌నగర్‌లో ఈఎస్‌ఐ ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తానని మంత్రి కిషన్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

ఘనంగా పోతులూరి విగ్రహ ప్రతిష్ఠ



ఆలయం వద్ద ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు

నందిగామ: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాన్ని శుక్రవారం ఘనంగా ప్రతిష్ఠించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానాన్ని రాయడం ఎంతో గొప్ప విషయమన్నారు. విగ్రహ ప్రతిష్ఠతో పాటు ధ్వజ స్తంభాన్ని నెలకొల్పారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింహయాదవ్, ఎంపీటీసీలు దేపల్లి కుమార్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, అప్పారెడ్డిగూడ ఉప సర్పంచ్ సీతారాం, యూత్ కాంగ్రెస్ నాయకులు మోహన్, నాయకులు శ్రీశైలం, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపీటీసీ రాజునాయక్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రవీందర్ యాదవ్ తదితరులు

కేశంపేట: మండల కేంద్రంలోని దవళగిరి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుక సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎంపీపీ రవీందర్ యాదవ్ శుక్రవారం ఆవిష్కరించారు. 7వ తేదీ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, 8న ధ్వజారోహణం, గరుడ సేవ, 9న వేంకటేశ్వరస్వామి అలంకరణ, 10న అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం, 11న పూర్ణాహుతి, 12న పట్టాభిషేకం, చక్రతీర్థం, 13న పందెం బండ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలసాని వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ విశ్వనాథం, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, చంద్రశేఖర్, మురళీమోహన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి వేగవంతం

ఎంపీపీ రవీందర్ యాదవ్



అభివృద్ధి పనులపై ప్రజలతో చర్చిస్తున్న ఎంపీపీ రవీందర్ యాదవ్

కేశంపేట: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ ఏ రవీందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని సంగెం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై గ్రామస్తులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చొరవతో నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. మండలంలో కూడా అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, కుమ్మరి శ్రీను, షకీల్, వేణుగోపాలాచారి, బుర్ర యాదగిరి గౌడ్, వెంకటేష్ గౌడ్, బాలస్వామి పాల్గొన్నారు.

అగ్నివీరులకు సన్మానం

షాద్‌నగర్ రూరల్: పట్టణంలోని బీఏఎం డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్ రెండో సంవత్సరం చదువుతున్న అరుణ్‌కుమార్, సాయికుమార్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఫలితాల్లో అగ్నివీర్‌కు ఎంపికయ్యారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్యగౌడ్ ఆధ్వర్యంలో అధ్యాపకులు అరుణ్‌కుమార్, సాయికుమార్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మచ్చేందర్, అధ్యాపకులు నర్సింలు, మణివర్ధన్‌రెడ్డి, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రయోగశాల

మొయినాబాద్: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పూర్తిస్థాయి విజ్ఞానాన్ని అందించేందుకు స్వచ్ఛంద సంస్థ ద్వారా ఓ ప్రైవేటు కంపెనీ ముందుకొచ్చింది. లక్షల రూపాయాలు ఖర్చుచేసి పాఠశాలలో ప్రయోగశాలను ఏర్పాటు చేసింది. మండలంలోని వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏఎండీ కంపెనీ ప్రయోగశాలను ఏర్పాటు చేసింది. యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏఎండీ కంపెనీ.. పాఠశాలలో సుమారు రూ.3.50 లక్షలు ఖర్చుచేసి 84 రకాల పరికరాలను తెప్పించి ప్రయోగశాలలో పెట్టింది. శుక్రవారం కంపెనీ ప్రతినిధి ప్రయోగశాలను ప్రారంభించారు.